
గుడిమల్కాపూర్ సాయిబాబా ఆలయంలో..


గోషామహల్ శ్రీరామ్ మందిర్ కల్యాణ వేడుకల్లో..


దారుసలాంలో సీతారాముల కల్యాణ వేడుకలు


ధూల్‌పేట్‌లో పాల్కి శోభాయాత్రను ప్రారంభించిన మంత్రి తలసాని, నందకిశోర్ వ్యాస్ బిలాల్

వైభవం.. సీతారాముల కల్యాణం

భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు
- ఉత్సాహంగా సాగిన శోభాయాత్ర
- పోలీసుల భారీ బందోబస్తు


మంగళ సూత్రం చూపిస్తున్న పీఠాధిపతి 1008 రాహుల్‌దాస్ బాబా

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గురువారం శ్రీరామనవమి వేడుకలు కనుల పండువగా జరిగాయి. ఉదయం నుంచి ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ సీతారామచంద్రుల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం నిర్వహించిన శోభాయాత్ర నందడిగా సాగింది.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం

తలంబ్రాలు పోసే శుభఘడియ




శ్రీరామనవమి వేడుకల్లో జీవన్ సింగ్


సబ్జిమండి పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు


పూజలు చేసిన బీఆర్ఎస్ నాయకుడు ఆశీష్‌కుమార్ యాదవ్


భక్తరామదాసు బంధీఖానాలో పూజల్లో ఈజీ శ్రీనివాసరాజు తదితరులు


అన్నదానం చేస్తున్న రవి అండ్ కంపెనీ నిర్వాహకులు


నాంపల్లిలో..


శోభాయాత్రలో రాష్ట్ర బీజేపీ కోఆర్డినేటర్ గోపాల్‌జీ తదితరులు


ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ..


రాములోరికి పట్టు వస్త్రాలు తెస్తున్న క్రిష్ణ, స్వప్నకుమారి

క్లుప్తంగా

భాగ్యలక్ష్మి అమ్మవారి పల్లకీ సేవ


చార్మినార్ ప్రధాన రోడ్డులో అమ్మవారి పల్లకీ సేవ ఊరేగింపు

చార్మినార్: శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో గురువారం సాయంత్రం పాత బస్తీ వీధుల్లో కనుల పండువగా కొనసాగింది. భాగ్యలక్ష్మి ఆలయం నుంచి ప్రారంభమైన అమ్మవారి పల్లకీ సేవ, ఊరేగింపు గుల్జార్ హౌజ్, ఆగ్రా హోటల్, ఉర్దూ గల్లీ, అగర్వాల్ స్కూల్, మామాజుమ్లా పాటక్, ఘాన్సీబజార్, హైకోర్టు రోడ్డు, మదీనా, పత్తర్‌గట్టి, కాలికమాన్, ఆగ్రా కాలనీ, చౌక్ మైదాన్ ఖాన్ మీదుగా తిరిగి ఆలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ శశికళ, సూర్య ప్రకాశ్‌తో పాటు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చార్మినార్ నియోజకవర్గం కన్వీనర్ ప్యారసాని వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి


నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: నియోజకవర్గ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తున్నామనికార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. అభివృద్ధి పనులపై గురువారం ఆయన టోలిచౌకిలోని తన కార్యాలయంలో వివిధ డివిజన్ల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న వరదనీటి పైప్‌లైన్ పనులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. పనుల్లో వేగంగా పెంచేలా అధికారులకు సూచిస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా రంజాన్ మాసంలో తరావీ ప్రార్థనలు జరుగుతున్న మసీదులు, కమ్యూనిటీ హాళ్ల వద్ద ప్రత్యేకంగా శానిటేషన్ పనులపై దృష్టి సారిస్తున్నానని ఆయన అన్నారు. మజ్లిస్ ఏరియా కమిటీ నాయకులు సైతం తమ తమ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ నాయకుడు బదర్ ఉద్దీన్, హబీబ్ చావూస్, మజీద్ తదితరులున్నారు.


జగదీష్ మందిర్‌లో కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు


గౌలిగూడ రామ్‌మందిర్‌లో.. కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్


గౌలిపురా: వేడుకల్లో శ్రీ నిరాకర భక్త సమాజం సభ్యులు


కల్యాణోత్సవంలో గాజుల అంజయ్య దంపతులు


దబీర్‌పురా కోమటివాడిలో..


జియాగూడ ఆరెకటిక సంఘంలో.. కార్పొరేటర్ దర్శన్ తదితరులు


కేసరి హనుమాన్ యువ సంఘటన్ శోభాయాత్ర


సంతోష్‌నగర్‌లో..


వేడుకల్లో దక్షిణ మండలం అదనపు డీసీపీ ఆనంద్, సల్లా కృష్ణ


ఎస్‌డీనగర్‌లో.. బీఆర్ఎస్ నాయకురాలు శాంతిదేవి


శోభాయాత్రలో నందకిశోర్ వ్యాస్ బిలాల్, పూజవ్యాస్ బిలాల్

శ్యామ్‌రావు ముదిరాజ్‌కు సన్మానం



చార్మినార్: కందికల్‌గేట్ తూంబండలోని నాగులాంబ ఆలయ అభివృద్ధికి కృషి చేసిన గ్రేటర్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాశమ్మోని శ్యాంరావు ముదిరాజ్‌ను గురువారం ఆలయ కమిటీ అధ్యక్షులు భిక్షపతి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ దేవాలయాన్ని అంచలంచెలుగా అభివృద్ధి చేయడంలో శ్యామ్‌రావు ముదిరాజ్ ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్‌రెడ్డి, రమేశ్, పరిపూర్ణ, విజయ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నాంపల్లి: టీఎస్ లాసెట్–23 ప్రవేశ పరీక్షను రాయబోయే అభ్యర్థులకు సివిల్ సర్వీసెస్ అకాడమీ హైదరాబాద్ సంస్థ ఆన్‌లైన్ ద్వారా ఉచిత కోచింగ్ ఇస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ బషీర్ అహ్మద్ ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి 2న టీఎస్ లాసెట్–23 ప్రవేశ పరీక్షకు నోటిఫికేషన్ విడుదలయ్యిందని, మే 25న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ప్రవేశానికి ఏప్రిల్ 6 లోపు దరఖాస్తు గడువు ఉన్నట్లు వివరించారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తమ సంస్థ ఉచితంగా ఆన్‌లైన్‌లో కోచింగ్‌ను ఇస్తున్నట్లు తెలిపారు. సివిల్ సర్వీసెస్ అకాడమీ ద్వారా ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని సూచించారు. నిష్ణాతులైన న్యాయ కోవిదుల చేత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మూడేళ్ల, ఐదేళ్ల కోర్సుల్లో చేరదలచుకున్న అభ్యర్థులకు తాము మూడేళ్లుగా ఉచితంగా కోచింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ముందుగా తమ పేరును నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలకు 79897 87990 లేదా 96185 50842 లలో సంప్రదించాలని కోరారు.

షేక్‌పేట్‌లో కార్పొరేటర్ పర్యటన

గోల్కొండ: షేక్‌పేట్ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని బల్దియా స్టాండింగ్ కమిటీ సభ్యుడు, షేక్‌పేట్ కార్పొరేటర్ మహ్మద్ రాషెద్ ఫరాజుద్దీన్ అన్నారు. గురువారం ఆయన డివిజన్ పరిధిలోని మినీ గుల్షన్ కాలనీ, లక్ష్మణ్‌నగర్ కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ.. స్థానికులు తమ సమస్యలను తెలపడానికి తమ కార్యాలయానికి వచ్చే బదులు తానే ఇంటింటికీ మజ్లిస్ కార్యక్రమం నిర్వహిస్తూ స్థానికులను కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసుకుంటున్నానన్నారు.

నేడు మక్కా మసీదులో యౌముల్ ఖురాన్ సభ

శాలిబండ: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మక్కా మసీదులో రెండో శుక్రవారం జల్సా–ఇ–యౌముల్ ఖురాన్ సభను ఆలిండియా సున్నీ ఉల్మా బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు మక్కా మసీదు నిర్వాహకులు తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా ఐదు శుక్రవారాల పాటు యౌముల్ ఖురాన్ సభ కొనసాగుతుందన్నారు. మూడో శుక్రవారం ఏప్రిల్ 7న మజ్లిస్ బచావ్ తెహ్రీక్ (ఎంబీటీ) ఆధ్వర్యంలో.. నాలుగో, ఐదో శుక్రవారాలు 14, 21వ తేదీల్లో మజ్లిస్ పార్టీ (ఎంఐఎం) ఆధ్వర్యంలో కొనసాగుతుందన్నారు.

ప్రత్యేక పూజలు

చార్మినార్: చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి పల్లకి సేవ ఊరేగింపు సందర్భంగా గుల్జార్‌హౌజ్ వద్ద టీఎస్ బసవ కేంద్రం అధ్యక్షుడు నాగ్‌నాథ్ మాశెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపునకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ శశికళ తదితరులు పాల్గొన్నారు.




దబీర్‌పురా: కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జాన్ బార్లా, జాతీయ మైనార్టీ కమిషన్ గౌరవాధ్యక్షుడు ఇక్బాల్ సింగ్ లాల్‌పురాను గురువారం తెలంగాణ రాష్ట్ర బీజేపీ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ మర్యాదపూర్వకంగా కలిశారు.